# DR.V.S.KRISHNA GOVT. DEGREE COLLEGE

(An Autonomous Institution Affiliated to Andhra University)
Reaccredited by NAAC with 'A' Grade (3rd Cycle)
Destrict Resource Centre & Centre for Research Studies
Maddilapalem, Visakhapatnam-530 013, Andhra Pradesh

## DEPARTMENT OF COMMERCE



# DIGITAL MARKETING



### CERTIFICATE COURSE

## Google Digital Unlocked

| | | | |
|---|---|---|---|
| Dr.Ch.Vishnumurthy<br>HOD of Commerce | Dr.G.Srinivasa Rao<br>Course Coordinator | G.Arunkumar<br>Course Coordinator | Dr.I.Vijaya Babu<br>Principal |








Google
WE ARE
CERTIFIED

# డిజిటల్ మార్కెటింగ్ పరిధి అపారం



విద్యార్థులకు సర్టిఫికెట్లు బహూకరిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి



గూగుల్ సర్టిఫికేషన్ పూర్తిచేసిన విద్యార్థులతో వీసీ ప్రసాద రెడ్డి

- సర్టిఫికేషన్ కోర్సులతో మెరుగైన అవకాశాలు
- నూతన నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలి

**ఏయూక్యాంపస్ (విశాఖ తూర్పు):** డిజిటల్ మార్కెటింగ్ రంగం తన పరిధిని విస్తృతం చేసుకుంటోందని ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం సెనేట్ మందిరంలో డిజిటల్ మార్కెటింగ్‌లో గూగుల్ సర్టిఫికెట్ కోర్సు పూర్తిచేసిన డాక్టర్ వీఎస్ కృష్ణా కళాశాల విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న అర్ధశతాబ్దం ఆవిష్కరణకు, సమూల మార్పులకు కేంద్రంగా నిలుస్తుందన్నారు. ఉపాధి పొందడానికి, నిలుపుకోవడానికి నిరంతరం యంత్రాలతో పోటీ పడాల్సిన పరిస్థితులు ఎదురవుతాయన్నారు. నిరంతర అధ్యయనకారులుగా యువత నిలవాల్సిన అవసరం ఉందన్నారు. స్టార్టప్, ఆలోచనలు నేడు విలువైన ఆస్తులుగా నిలుస్తున్నాయన్నారు. నవ్య ఆలోచనలే నేటి తరానికి పెట్టుబడిగా మారుతాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి యువతను నైపుణ్యాలతో సుసంపన్నం చేసే దిశగా పనిచేస్తున్నారన్నారు. విద్య, ఆరోగ్య రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత అందిస్తోందన్నారు. విద్యార్థుల ఫీజులను పూర్తిగా ప్రభుత్వం చెల్లిస్తూ, విద్యావంతులతో కూడిన సమాజాన్ని నిర్మించే ప్రయత్నం చేపట్టడం మంచి పరిణామమన్నారు. రాష్ట్రానికి ఆర్థిక వనరులను, అవకాశాలను కల్పించే ప్రాంతంగా విశాఖనగరం నిలుస్తోందన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ డిజిటల్ మార్కెటింగ్ వర్తమాన సమాజానికి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. గూగుల్ సర్టిఫికేషన్ పొందడం మంచి పరిణామమన్నారు. సాఫ్ట్‌స్కిల్స్, లైఫ్‌స్కిల్స్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

డాక్టర్ వీఎస్ కృష్ణా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయ్ బాబు మాట్లాడుతూ ఏయూ సహకారంతో విద్యార్థులకు ఉపయుక్తంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల అధ్యాపకులు సైతం ఈ కోర్సును పూర్తిచేయడం, విద్యార్థులకు మార్గదర్శకం అందించడం జరిగిందన్నారు. రీసెర్చ్ గైడెన్స్ అందించే అవకాశం కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, పాలక మండలి సభ్యులు డాక్టర్ సీహెచ్‌వీఎంకే హరి తదితరులు పాల్గొన్నారు.

## విపత్తు సమయంలో..



కోవిడ్ విపత్తు సమయంలో ఆన్‌లైన్ కొనుగోళ్లు పెరిగాయి. ప్రస్తుత కాలంలో ఆన్‌లైన్ మార్కెటింగ్ బాగా విస్తరించింది. వీటిపై అవగాహన పెంచుకోవాల్సిన అసవరం ఉంది. డిజిటల్ మార్కెటింగ్‌పై సంపూర్ణ అవగాహన అందించే విధంగా ఈ కోర్సు ఉపయోగపడింది.

– బి.వరహాలు, విద్యార్థిని

## వ్యాపారంపై అవగాహన



వినియోగదారుల ఆసక్తులు, అభిరుచులకు అనుగుణంగా మనం వ్యాపారం చేయాలి. వినియోగదారులు అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులను అందిస్తాం. వ్యూస్ పెంచుకోవడం, యూట్యూబ్ వీడియోలు, ప్రత్యేకంగా వెబ్‌సైట్ తయారు చేసుకోవడం వంటివి డిజిటల్ మార్కెటింగ్‌లో భాగమే.

– పి.దివ్యశ్రీ, విద్యార్థిని

## ఆత్మస్థైర్యం పెంచింది



ఉత్పత్తులు విక్రయించడానికి, అనుసరించాల్సిన విధానాలు కోర్సులో వివరించారు. ప్రతీ మాడ్యూల్ ముగిసిన తరువాత క్విజ్ నిర్వహించేవారు. కోర్సు పూర్తిచేసిన తరువాత ఆన్‌లైన్ పరీక్షలో 80 శాతానికిపైగా మార్కులు సాధిస్తేనే సర్టిఫికేషన్ అందిస్తారు. కోర్సు పూర్తిచేయడం ఆత్మస్థైర్యాన్ని పెంచింది.

– ఎస్.నందిని, విద్యార్థిని

## 26 మాడ్యూల్స్



కోర్సు మెత్తం 26 మాడ్యూల్స్‌గా విభజించారు. ప్రతి మాడ్యూల్‌కు సంబంధించిన వీడియో ఉంటుంది. డిజిటల్ మార్కెటింగ్ పూర్తి స్వరూపాన్ని ఇక్కడ నేర్చుకునే అవకాశం ఏర్పడుతుంది. ఎక్కడ నుంచైనా వీటిని పూర్తిచేయడం సాధ్యపడుతుంది. ఒక కొత్త అవకాశాన్ని అందిపుచ్చుకునే మార్గం సర్టిఫికేషన్‌తో సాధ్యపడింది.

– బి.లలితా దేవి, విద్యార్థిని

సాక్షి Wed, 16 February 2022
https://epaper.sakshi.com/c/66266398

Google Digital Unlocked

# Dr.Gudipati Srinivasa Rao

is hereby awarded this certificate of achievement for the successful completion of **The Fundamentals of Digital Marketing** certification exam on **10/02/2022**

Matt Brittin

President – Google EMEA

iab. europe ENDORSED

The Open University

Townsend Pamela Feehan

CEO – IAB Europe

Certificate ID: B7Q WNR WNT

Verify the authenticity of this certificate at: https://learndigital.withgoogle.com/link/1tb5mplmosg